# PEACE RALLY

**RGUKT, R K Valley** **17 th February, 2019.**

**Photos of Event:**



వేంపల్లె: ట్రిపుల్ ఐటీలో కొవ్వొత్తుల ప్రదర్శనలో డైరెక్టర్ సుదర్శనరావు

## జవాన్ల స్మృతికి నివాళిగా 10కే రన్

**వేంపల్లె, న్యూస్‌టుడే:** ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు దేశానికి ఉపయోగపడే ప్రయోగాలు చేయాలని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ అభియంత్ సమన్వయ కర్త ఇమ్రాన్ షరీఫ్ అన్నారు. ఇటీవల జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉగ్రవాదుల దాడిలో అమరులైన జవాన్ల ఆత్మశాంతి కోసం ఆదివారం ట్రిపుల్‌ఐటీలో 10కేరన్ మారథాన్‌ను నిర్వహించారు. ఈ మారథాన్‌ను ఇమ్రాన్‌షరీఫ్, సాంస్కృతిక విభాగం సమన్వయకర్త బ్రహ్మానందయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ 10కేరన్‌లో 4000 మంది విద్యార్థిని, విద్యార్థులు వేర్వేరుగా పాల్గొన్నారు. ఈ రన్‌లో అబ్బాయిల విభాగంలో అశోక్‌కుమార్, సాయి, మునిశేఖర్... అమ్మాయిల విభాగంలో శ్వేత, శోభ, ప్రవల్లికలు బహుమతులు సాధించారు. కార్యక్రమంలో సుమంత్, శ్రీను, వికాస్, శైల్జా, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.





Eenadu epaper

ట్రిపుల్‌ఐటీ వద్ద 10కేరన్‌లో పాల్గొన్న ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు

# అమరవీరులకు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల నివాళి



పరుగు పందెం ప్రారంభిస్తున్న కోఆర్డినేటర్లు

వేంపల్లె : జమ్మూకశ్మీర్‌లో పుల్వామా ఘటనలో మృతిచెందిన అమరవీరులకు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు నివాళులు అర్పించారు. ఆదివారం డైరెక్టర్ సుదర్శన్‌రావు ఆదేశాల మేరకు విద్యార్థులకు మారథన్ 10కె పరుగు పందెం నిర్వహించారు. ముందుగా అభియంత్ కో ఆర్డినేటర్ ఇమ్రాన్ షరీఫ్, కల్చరల్ కో ఆర్డినేటర్ బ్రహ్మానందయ్యలు కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించారు. పరుగు పందెంలో పీయూసీ-1 నుంచి ఇంజినీరింగ్ విభాగం నాల్గవ సంవత్సరం విద్యార్థుల వరకు దాదాపు 3వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో మొదటి బహుమతి అశోక్‌కుమార్, రెండవ బహుమతి సాయి, మూడవ బహుమతి మునిచేతన్, బాలికల విభాగంలో మొదటి బహుమతి స్వేత, ద్వితీయ, తృతీయ బహుమతులను శోభ, ప్రవల్లికలు గెలుచుకున్నారు. జవానుల ఆత్మశాంతి కోసం 16అడుగుల వెడల్పుతో మారథాన్ లోగోను చిత్రీకరించారు.